జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం, మే 19, 2024 పేజీలు 6




## టిఎస్ స్థానంలో 'టీజీ తక్షణమే అమలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..**

ప్రజాజ్యోతి కరీంనగర్ కలెక్టరేట్: టిఎస్ స్థానంలో టిజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో దీంతో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీ ని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలుపడ్డాయని పేర్కొన్నారు.జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏ జెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు,


మిగతా 2లో

# కుక్కలున్నాయి జాగ్రత్త!









### వేములవాడలో కుక్కల సంఖ్య తీవ్రతరం
### పెరుగుతున్న కుక్కకాట్ల ప్రమాదాలు
### చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపాలు

వేములవాడ, మే 18, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని పలు వార్డుల్లో శునకాల బెడద తీవ్రమవుతుంది. వార్డుల్లో కుక్కల బీభత్సంతో ప్రజలు భయాందోళలకు గురికావాల్సి వస్తుంది. పట్టణంలో కుక్కలు స్వైర విహారంచేస్తున్నాయి. వీటితో పలు వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుక్కల బెడదనుంచి కాపాడాలని మున్సిపల్అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. కుక్కల కారణంగా పిల్లలుబయటికి వెళ్లాలంటే భయపడుతున్నారు. పట్టణంలో 20 వార్డుల్లో 40 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. ప్రతినిత్యం వేములవాడకు రాజన్నను దర్శించుకునేందుకు వేములవాడకు భక్తులు, యాత్రికులు వేలాదిగా తరలివస్తుంటారు. కుక్కలబెడదతో భక్తులు, పట్టణవాసులు ఇబ్బందులు ఎదుర్కొనాల్సివస్తుంది.

**తీవ్ర తరం అవుతున్న కుక్కల సంఖ్య..**

వేములవాడ పట్టణంలో గతంలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో పట్టణంలోని పలు వార్డుల్లో కుక్కలను పట్టే కార్యక్రమం నిర్వహించారు. ఇప్పుడు మళ్లీ వార్డుల్లో

మిగతా 2లో

## ఆరు నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని సక్రమంగా చేయలేదు



**రైతుబంధు ఇస్తారో, రైతు భరోసా అమలు చేస్తారో సీఎం స్పష్టం చేయాలి**
**సన్న వడ్లకు భోనస్ అంటూ..బోగస్ మాటలు చెప్పొద్దు**
**ప్రభుత్వం పని తీరుపై ప్రజలు అసంతృప్తి**
**కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**
**హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం**

కరీంనగర్, మే 18, (ప్రజాజ్యోతి): తెలంగాణ రైతులకు ఖరీఫ్ సీజన్ లో రైతుబంధు ఇస్తారో... రైతు భరోసా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు రూ.15000లు ఇస్తారో కేబినెట్ బేటీలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు అవుతున్న ఇప్పటి వరకు చెప్పుకో దగ్గ పని ఒక్కటి చేయలేదని, సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు ఇదే నిదర్శనమని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు 7700ల కోట్లు రైతుబంధు కోసం కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి కావాల్సిన కాంట్రాక్టు సంస్థలకు ఇచ్చుకున్నారని, రైతులకు గత

మిగతా 2లో

## జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి
- బయో మెట్రిక్ హాజరు దృష్ట్యా పరీక్షా కేంద్రంలోకి అనుమతి
- ఉదయం 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలో అనుమతి ఉండదు
- హాల్ టికెట్ తో పాటు బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలి
- సిసి కెమెరాలు, పోలీస్ బందోబస్తులో పరీక్ష నిర్వహణ
- అభ్యర్థులు ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రానికి వెళ్ళి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలి
- సిరిసిల్ల జిల్లాలో 4699 మంది అభ్యర్థులకు 15 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం మహేందర్ రెడ్డి



2లో

# కుక్కలున్నాయి జాగ్రత్త!

మొదటిపేజీ తరువాయి..

వాటి సంతానం పెరిగి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. పట్టణంలోని భగవంతరావునగర్, సుభాష్నగర్, గాంధీనగర్, సాయినగర్, ఉప్పుగడ్డవీధులలో కుక్కల సంచారం తీవ్రంగా ఉంది. పలు వార్డుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

**ఇద్దరి చిన్నారులపై కుక్కల దాడి..**

**మున్సిపల్ అధికారులు పట్టింపు కరువు..**

గత రెండు రోజుల క్రితం భవాని నగర్, అంజనీ నగర్ లలో ఇద్దరి చిన్నారులపై కుక్కలు దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాయి.మున్సిపల్ అధికారులకు సమస్య విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పట్టణంలోని వార్డుల్లో కుక్కల సంచారం అధికంగా ఉందని స్థానికులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో బయటకు వెళ్లాలంటే పలు ప్రాంతాల్లో ప్రజలు జంకుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిపైన కుక్కలు దాడి చేస్తున్నాయి. తూతూ మంత్రంగా సిబ్బంది కుక్కలను తరమినా మళ్లీ తిరిగి పట్టణంలోనే సంచరిస్తున్నాయని ఆయా వార్డుల ప్రజలు తెలిపారు. పలువురు కుక్కకాటుతో గాయపడి మున్సిపల్ సిబ్బందికి చూపిన అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలకంలో కుక్కలు, పందులు పట్టేందుకు ప్రత్యేక సిబ్బంది గానీ, వాహనం గానీ లేదు. వీటిని పట్టి తరలించాలని ఏటా మున్సిపల్ కౌన్సిల్లో తీర్మానం చేసినా అమలు జరగడం లేదు. వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు ఎక్కువగా బయట సంచరిస్తుంటారు. సెలవులకు ముందుగానే అధికారులు స్పందించి కుక్కకాటుకు గురికాకుండా చర్యలు తీసుకునేలా కోరుతున్నారు. నగరపంచాయతీ నుంచి మున్సిపల్ అప్గ్రేడ్ అయినా పట్టణంలో కుక్కల సమస్య పోవడం లేదని పాలకవర్గం, అధికారులు ప్రత్యేకచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**కుక్క కరిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి**

**ప్రభుత్వ విధ్యాధికారి రేగులపాటి మహేష్ రావు**

కుక్క కరిస్తే రేబిస్ వ్యాధి వస్తుంది. ఆ వ్యాధి రాకుండా కుక్క కరిచిన వెంటనే వైద్యులను సంప్రదించి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ (ఏఆర్వీ) ఇంజక్షన్లు వేయించుకోవాలి. కుక్క కరవకుండా ముందుస్తుగా కూడా టీకా మాదిరిగా ఈ ఇంజక్షన్లు మూడు డోసులు వేసుకోవచ్చు. కుక్క కరిచిన తీవ్రత నుబట్టి జ్వరం, రేబిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. ప్రభుత్వ వైద్యశాలలో కుక్కకాటుకు తీసుకోవాల్సిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి

# రైతులు ఆందోళన చెందవద్దు

**తడిచిన ప్రతి గింజను కొంటాం**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రామారావు**



కాల్వ శ్రీరాంపూర్, ,(ప్రజా జ్యోతి) మే 18: రైతులు అకాల వర్షాలకు ఆందోళన చెందవద్దు తడిసిన ప్రతి గింజను కొంటామని పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు అన్నారు. నీ మేరకు ఎమ్మెల్యే శనివారం నాడు మండలంలోని మంగపేట వెల్లంపల్లి కూనారం తదితర గ్రామాల్లో గల వరి కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిల్లర్లు కటింగ్ ల పేర్లతో మోసం చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన్నమైన సదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు డొంకన మొగిలి బంగారు రమేష్ రాణవీణ శ్రీనివాస్ వెల్తురు రమేష్ ఖలీముద్దీన్ సబ్బని రాజమల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 5 విధిగా స్కూల్ డ్రెస్ యూనిఫామ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేటలో జూన్ 5 విధిగా స్కూల్ డ్రెస్ యూనిఫామ్ మహిళా సంఘాలకు పెట్టిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. శనివారం అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ సందర్శించి, వారికి కావలసిన సూచనలు, సలహాలు చేశారు. నాణ్యత పరమైన విషయాలలో తీసుకోవలసిన అంశాలు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని అనుకున్న విధంగా అనుకున్న సమయంలో పూర్తి చేయాలని సూచించారు. వీటికి కావలసిన కటింగ్ మిషన్లు అవసరం మేరకు కొనుగోలు చేసి వినియోగం తీసుకురావాలని సూచించారు.





# జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , అదనపు కలెక్టర్ పి.గౌతమిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 563 గ్రూప్ 1 పోస్టులకు ఫిబ్రవరి లో నోటిఫికేషన్ విడుదల చేసిందని, జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష పకడ్బందీ నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు దాదాపు 4లక్షల పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, జూన్ 9న ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో గతంలో రెండు సార్లు పొరపాట్లు జరిగాయని, వాటిని పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రూప్ 1 పరీక్షలు సజావుగా నిర్వహించే దిశగా కలెక్టర్ లను చీఫ్ కోఆర్డినేటింగ్ అధికారులుగా, అదనపు కలెక్టర్ లను అదనపు కోఆర్డినేటింగ్ అధికారులుగా నియమిస్తున్నామని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడా అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్ టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే మహిళా, పురుష అభ్యర్థులను తనిఖీ చేయుటకు పోలీస్ శాఖ ద్వారా తగిన ఏర్పాట్లు చేయాలనీ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9-00 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, అభ్యర్థులు రెండు గంటల ముందుగా వచ్చే విధంగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో 10-00 తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలు రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. జిల్లాలలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమించాలని, జిల్లా అధికారులతో కూడిన ఫ్లయింగ్ స్క్వాడ్ సిద్ధం చేయాలని, పరీక్ష నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ లకు సూచించారు. అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సులు ఆ రోడ్డులలో నడిపే విధంగా ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉండాలని, ప్రశ్న పత్రాల, ఓ.ఎం.ఆర్ షిట్ లో భద్రతకు స్ట్రాంగ్ రూం లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, జిల్లాలో 4699 మంది అభ్యర్థుల కోసం 15 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, సి.సి. కెమెరాల ఏర్పాటుతో పాటు, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి,బయోమెట్రిక్ యంత్రాలు 1 రోజు ముందు జిల్లా కు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# ఆరు నెలలైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పని సక్రమంగా చేయలేదు

మొదటిపేజీ తరువాయి...

యాసంగి రైతుబంధు డబ్బులను ఇంకా ఖాతాల్లో జమ చేస్తున్నరని, వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు రైతుభరోసా ద్వారా ఎప్పుడు పెట్టుబడి సాయం అందిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గత పదేళ్ళలో కేసీఆర్ సర్కారు రైతులకు పెట్టుబడి అందించి వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లకుండా చేసి ఆదుకోవడం జరిగిందని... రైతుబంధు పథకాన్ని పీఎం నరేంద్రమోదీ, ఎంపీలు మెచ్చుకున్నారని, బీజేపీ కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పేరిట రైతులకు డబ్బులు ఇస్తుందని అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఎరువులపై సబ్సిడీలు ఇచ్చాయని.. కానీ రైతులకు పంట సాగు సమయంలో పెట్టుబడి కోసం రైతుబంధు ద్వారా 10000లు సాయం చేసి అదుకున్నది మాత్రం కేసీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జూన్ మొదటి వారంలో రైతుభరోసా డబ్బులు ఇవ్వాలని, రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పంట సాగు చేసే సమయంలో కాకుండా పంట చేతికందే సమయంలో రైతుబంధు డబ్బులు ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. ఈ ఏడాది జూన్ మొదటి వారంలోనే వర్షాలు వస్తాయని వాతావరణశాఖ చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం విషయం పై కేబినెట్ లో చర్చ జరపాలని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు వరి ధాన్యానికి క్వింటాలుకు 500ల భోనస్ ఇస్తామని...ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సన్న ధాన్యానికే 500ల భోనస్ ఇస్తామని బోగస్ మాటలు మాట్లాడటం ఏంటని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భోనస్ ప్రకటన పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఎందుకు చేయలేదని, ఎన్నికలు ముగిశాక ప్రకటన చేయడం హాస్యస్పదమన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ప్రకటన చేస్తే ఎంపీ అభ్యర్థుల డిపాజిట్ కూడా గల్లంతు అయ్యేదన్నారు. ప్రభుత్వం భోనస్ పేరుతో బోగస్ మాటలు మానుకుని ప్రతి రైతు దగ్గర ధాన్యం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నూటయాభై రోజులైనా చలనం లేదని, ప్రభుత్వం కాలయాపన చేసే పనులు చేస్తుందని..ప్రజలు..రైతులకు ఉపయోగపడే పనులు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తిట్ల మీద కాకుండా ప్రజలకు ఏం చేయాలో ఆలోచన చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, గట్టు రామచంద్రరావు, పన్యాల భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ స్థానంలో 'టీజీ తక్షణమే అమలు



మొదటిపేజీ తరువాయి..

కార్పొరేషన్లు,వెబ్ సైట్ లు, ఆన్లైన్ ప్లాట్ ఫారమ్ లు.. ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్ ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్స్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్ కు బదులుగా టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన నివేదికలు పంపాలని, ఆ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# మే 31లోగా విదేశీ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే- 18: 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి.హెచ్. డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.



అంగరంగ వైభవంగా
## వాసవి మాత జయంతి వార్షికోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ మే 18 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణం లోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల వాసవి మాత దేవాలయంలో శనివారం వాసవి మాత జయంతి... వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండువ గా జరిగాయి..ఉదయం గణేష్ పూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి... అనంతరం అమ్మవారికి అభిషేకం.. అంతకు ముందు పెద్ద ఎత్తున హోమాలు.. కుంకుమ పూజలు జరిగాయి.. సాయంత్రం అమ్మవారి శోభాయాత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.. అమ్మవారి ఊరేగింపు వాసవి మాత దేవాలయం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా వేణుగోపాల స్వామి దేవాలయం నుండి వాసవి మాత దేవాలయం వరకు శోభయాత్ర జరిగింది.. పూజారులు చంద్రశేఖర్ శర్మ , సంతోష్ శర్మ పలువురు పూజారులు పాల్గొని అమ్మవారి జయంతి, వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరిపించారు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆవైశ్య సంఘం నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కళ్యాణం.. కమనీయం



కథలాపూర్, మే 18(ప్రజాజ్యోతి): మండలంలోని దుంపేటలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహాస్వామి కల్యాణం శనివారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో భాగంగా నిత్యపూజలతో పాటు విశ్వక్సేన ఆరాధన, మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, గౌరీ పూజ, అంకురారోపణ, స్థాపిత దేవత పూజలు, స్వామివారి ఎదురు కోలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ తంతును జరిపించారు. మేళ తాళాలతో భజనలు నిర్వహించారు. అంతకు ముందు సుప్రభావసేవ, నిత్యోత్సవాలు, అర్చన, పూర్ణాహుతి, అశ్వవాహన సేవ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై కల్యాణం తిలకించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఉత్సవాలు

మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శనివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే

**తాండ్రియాల బిజేపి నాయకులు**

కథలాపూర్, మే 18(ప్రజాజ్యోతి): అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని తాండ్రియాల బిజేపి నాయకులు అన్నారు. బిజేపి రాష్ట్ర నాయకులు ఎంపి బండి సంజయ్ పిలుపుమేరకు శనివారం అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని బిజేపి నాయకులు పరిశీలించారు. కొనుగోలు తూకం వేసి ఉంచిన బస్తాలను మిల్లులకు తరలించకపోవడంపై బిజేపి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొలకెత్తిన ధాన్యంతో నిరసన తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి నెల రోజులు గడిచిపోతున్నాయని ఇప్పటి వరకు సకాలంలో కొనుగోలు చేయడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వహుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో కోతలు విధిస్తూ కొనుగోలు చేస్తున్నారని అదనంగా లారి డ్రైవర్లకు రూ.2 నుండి 4 రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. రైతులను ఆదుకోవడానికి వరికి బోనస్, రైతు భరోసా, రుణమాఫీ వంటివి వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు రకం ధాన్యాన్ని పండిస్తారని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని మెలికపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోందని, వెంటనే



కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు వివిధ గ్రామాల్లో బిజేపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు గడ్డం జలంధర్ రెడ్డి, రాచకొండ అంజయ్య, బైకని రాజు, నర్శరెడ్డి, నల్ల రాజీరెడ్డి, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవిత సారమే గీత సారం

**గీతా ప్రబోధక్ చిలమంతుల ఛత్రపతి**



కోరుట్ల మే 18 ప్రజా జ్యోతి : జీవిత సారమే గీత సారమని గీత ప్రపోధక్ చిలమంతుల చత్రపతి అన్నారు. కోరుట్ల పట్టణంలో గత పద్దెనిమిది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో స్థానిక ఝాన్సీ రోడ్ లోని త్రిశక్తి దేవాలయంలో గీతా సత్సంగ్ ఆద్వర్యంలో ఛత్రపతి 76 వ గీతా జ్ఞాన యజ్ఞం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ క్రిష్ణ పరమాత్మునికి పుష్పార్చన నిర్వహించి 256 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తులకు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గీతా ప్రబోధకులు చీలమంతుల ఛత్రపతి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత ప్రతి మానవుని జీవితానికి మార్గదర్శకంగా ఉంటుందని,ఈ గ్రంథం ప్రతీ మనిషికి వ్యక్తిగత, సామాజిక ధర్మాలపై స్పష్టమైన దారి చూపిస్తుందని కర్మనిరతిగా ఉండటం, స్వకర్తవ్యాన్ని నిర్వర్తించడం, భగవంతుని భక్తిగా జీవించడం గీతలో ప్రబోధించబడ్డాయని,శ్రీమద్భగవద్గీతను కేవలం ఒక గ్రంథంగా కాకుండా, జీవిత సత్యాలను బోధించే ఒక మార్గదర్శకంగా భావించవచ్చునని, ప్రతి సంకట సమయాల్లో, మనం గీతా బోధలను అనుసరించడం ద్వారా మన సమస్యలకు సమాధానాన్ని పొందవచ్చునని, శ్రీమద్భగవద్గీత ఒక సర్వ కాలిక మహత్యగ్రంథం అని, అది మనం నైతికంగా మరియు ఆధ్యాత్మికంగా ఉన్నతంగా ఎదగడానికి సహాయపడుతుందని, కృష్ణుడి సందేశాలు మన జీవితాలను మార్గనిర్దేశించేవిగా ఉంటాయి.కావున మనం శ్రీమద్భగవద్గీత చదవడం మరియు దాని ఆచరణ మనిషికి నిత్యనూతన స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు.ఈ సందర్భంగా గీతా సత్సంగ్ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివారం రోజున ఛత్రపతి 76వ గీతా జ్ఞాన యజ్ఞ సమాపనోత్సవం మరియు ఛత్రపతి ఇప్పటికి 75గీతా జ్ఞాన యజ్ఞాలు పూర్తిచేసి 76వ గీతా జ్ఞాన యజ్ఞం నిర్వహిస్తున్న సందర్భంగా అమృతోత్సవాలు అనగా వజ్రోత్సవ వేడుకలు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి గారి వద్ద భగవద్గీత శిక్షణ పొందిన పూర్వ విధ్యార్థులు అందరూ పాల్గొనవలసినదిగా పిలుపునిచ్చారు. అదేవిధంగా జగిత్యాల, కరీంనగర్, మెట్‌పల్లి, కమ్మర్‌పల్లి,ఖానాపూర్,రాయికల్, మల్లాపూర్, హైదరాబాదు, బొంబాయి, కాగజ్‌నగర్, పెద్దపల్లి సత్సంగ్ శాఖల ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సామాజిక వేత్త మంచాల జగన్, కట్కం గణేష్, కట్ట నారాయణ, అడ్వాల ప్రభాకర్, కోటగిరి పరమేశ్వర్, జనార్ధన్, రేగుల భూమానందం,పవన్, సత్సంగ్ సభ్యులు, సుమారు 500 మంది అభ్యాసకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**దొగ్గలి శ్రీధర్**



ప్రజాజ్యోతి, కరీంనగర్: వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ప్రభావాన్ని కోరారు.విద్యా సంవత్సరం చివరి దశకు వచ్చిన ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని అన్నారు.2022 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ లోనే 114కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. దీనితో విద్యార్థులు మరియు కళాశాల యాజమాన్యాలు ఆందోళన పడుతున్నారని అన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు.గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధారమైన విషయమని అన్నారు. తక్షణమే ఫీజు బకాయిలు విడుదల చేసి విద్యార్థులను మరియు కళాశాల యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.అలాగే బీసీ గురుకులాల్లో మరియు బీసీ సంక్షేమ వసతి గృహాల్లో తగినంత సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఎపి సెట్ (ఎంసెట్) లో రవీంద్ర బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ ఎపి సెట్ (ఎంసెట్) 2024 ఫలితాలలో రవీంద్ర బాలికల జూనియర్ కాలేజ్ విద్యార్థినులు ఐఐటి ,ఎన్ఈఈటి అకాడమీ లో ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు... రవీంద్ర బాలికల కాలేజ్ కి చెందిన విద్యార్థినీలు గొట్టిపడ్త భవ్య – 8424, ఎల్ది అనూష – 8643, బండి హన్సిక –10002 , గుండా హాశిని –10830, వీర్ల సాయినిధి –16819 యరగొర్ల హరిణి – 17965,అరుకుల హశ్విత – 20565, ర్యాంక్ లతో జిల్లా టాపర్స్ గా నిలిచారు.




ఎపి సెట్ (ఎంసెట్) లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీలను కళాశాల కరస్పాండెంట్ సుద్దాల రాజేశ్వర్ గౌడ్ , ప్రిన్సిపాల్ ఉప్పులపు శ్రీనివాస్, అధ్యాపకులు ఈ సందర్భంగా అభినందించారు.

వడదెబ్బ నుండి రక్షించుకునెందుకు
## ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : వడదెబ్బ నుండి రక్షించుకునెందుకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి భీమ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మెట్ పల్లి లోని పలు కూడల్ల లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి వడదెబ్బ నుండి రక్షించుకునేల అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా అవగహన కార్యక్రమంనిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్, కళాకారులు మహిపాల్, మల్లిక్, తేజ, రాజేందర్, ప్రవీణ్, అశోక్, రమేష్, సురేష్,ప్రకాష్,పోచయ్య, రాజ్ కుమార్,రాజేశ్వరి, రమ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



### ఎప్ సెట్ లో
## మెట్ పల్లి విద్యార్థికి 5599 ర్యాంక్



మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజాజ్యోతి) : ఎప్ సెట్ లో శనివారం విడుదలైనా ఎప్ సెట్ 2024 పరీక్ష ఫలితాల్లో మెట్ పల్లి పట్టణానికి చెందిన పసు నూరి రామ్ చరణ్ కి 5599 స్టేట్ ర్యాంక్ సాధించా డు. ప్రభుత్వ కాలేజీలో చదివి కూడా, తాజా ఎప్ సెట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మాసి స్ట్రీమ్ విభాగంలో 77.5 మార్కులతో ఈ ర్యాంక్ సాధించినట్టు ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.

### టిపిసిసి డెలిగేట్ సభ్యుడు
## కల్వకుంట్ల సుజిత్ రావు కు ఎన్నారై ఘన సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు ను కాంగ్రెస్ పార్టీ మెట్‌పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కుమారుడు ఎన్నారై జుబేర్ ఘనంగా సన్మానించారు. జుబేర్ దుబాయ్ నుండి ఇటీవల స్వగ్రామానికి తిరిగి రావడంతో సుజీత్ రావు శనివారం ఖుతుబోద్దీన్ ఇంటికి వెళ్లి జుబేర్ యోగక్షేమాలు తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా జుబేర్ సుజీత్ రావు ను శాలువాతో సన్మానించాడు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై అవగాహన కల్పించిన మున్సిపల్ అధికారులు

మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆదేశాలతో పౌర సంబంధాల శాఖ నేతృత్వంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ద్వారా బస్సుడిపో, చావడి, కొత్త బస్టాండ్ ప్రాంతంలో శనివారం కళాబృందాలు పారిశుద్ధ్య సిబ్బందికి ఆర్పి లకు ప్రజలకు పారిశుద్ధ్యం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి కాలువల లో చెత్త వేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలన్నారు. తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలన్నారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల మురికి నీరు ఉండకుండా చూడాలని, అక్కడ బ్లీచింగ్ చల్లాలన్నారు. దోమల నివారణ చేపట్టాలని, పారిశుద్ధ్య సిబ్బందికి తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎండలో జాగ్రత్తగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. మంచినీరు వెంబడి పెట్టుకోవాలని అవగాహన చేస్తూ పాట రూపంలో విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్, కళాబృందాలు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి

**31,201 మంది రైతుల నుంచి 2,08,566 మెట్రిక్ టన్నుల కొనుగోలు**
**2,02,125 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలింపు**
**28,612 రైతుల ఖాతాల్లో రూ.344 కోట్లు జమ**
**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో (2023-24) యాసంగి సీజన్ ధాన్యం సేకరణ మరో పది రోజుల్లో పూర్తికానుందని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు 259 ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని వెల్లడించారు. ఐకేపీ, పీఏసీఎస్ డీసీఎంఎస్, మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని వివరించారు. ఇప్పటిదాకా దాదాపు 31,201 మంది రైతుల నుంచి 2,08,566 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేసి, 2,02,125 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు.28,612 రైతుల ఖాతాల్లో రూ.344 కోట్లు జమ చేశామని వెల్లడించారు.

**శిక్షణ అందించి ఏర్పాట్లు**

ఏడాది యాసంగి సీజన్ ధాన్యం సేకరణ కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పక్కా ప్రణాళికతో ధాన్యం సేకరణకు ఏర్పాటు చేయించారు. ముందస్తుగా ఆయా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు పలుమార్లు శిక్షణ ఇప్పించారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తూకం వేసే యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్ తదితర సామాగ్రి ముందుగానే తరలించేలా ఏర్పాటు చేశారు. ఈసారి నూతనంగా ఐరిష్ యంత్రాన్ని కూడా ప్రవేశపెట్టారు. అలాగే ఏప్రిల్ ఒకటో తారీఖున జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



**ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం**

జిల్లాలోని రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు వాతావరణ శాఖ సమాచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు చేరవేశారు. ఏ రోజు వర్షం కురిసే అవకాశం ఉందో ముందస్తుగానే సమాచారం అందించడంతో ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లు అందజేసి జాగ్రత్తగా కాపాడే చర్యలు చేపట్టారు. లారీలను కూడా అందుబాటులో ఉంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించారు.

**పౌర సరఫరాల శాఖ కమిషనర్ తనిఖీ**

జిల్లాలోని తంగళ్లపల్లి మండలం నేరెళ్ల అలాగే పలు కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ డివిఎస్ చౌహన్ ఈ నెల 8వ తేదీన తనిఖీ చేశారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తడవకుండా కింద పైన టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ట్యాబ్ ఎంట్రీలు ఆన్లైన్లో వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు వేయాలని ఆదేశించారు. కమిషనర్ పర్యటనతో కొనుగోలు కేంద్రాల్లో పటిష్ట చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం సేకరించడంతో పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించి తమ ఖాతాలో డబ్బులు జమ చేసిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**పక్కా ప్రణాళికతో సేకరణ**

జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాం. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇప్పించి, వారికి కావాల్సిన యంత్రాలు ఇప్పించాం. రైతులకు ఇబ్బందులేకుండా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయించాం.

# బీజేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల సందర్శన



రాజన్న సిరిసిల్ల, మే 18: భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సూచనలతో జిల్లా పార్టీ అదేశాల మేరకు వీర్లపల్లి మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి శనివారం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. లాల్ సింగ్ తండా కొనుగోలు కేంద్రము, అడవి పదిర కొనుగోలు కేంద్రము, రంగంపేట కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాల్ సింగ్ తండా వద్ద తూకము వేయడము పూర్తి అయిందని, కానీ లారీలు రావడము లేదని తెలిపారు. అలాగే రైస్ మిల్లులలో ధాన్యము లారీలు తొందరగా అన్లోడ్ కావడం లేదని, ఇంకో 4 లారీలు అయితే ఐపోతదని అన్నారు. అడవి పదిరలో ఇంతవరకు కొందరు రైతుల గోస చూస్తే చాలా భాధగా ఉందని, కొందరు ఏప్రిల్ మొదటి వారంలో వరి కోత కోయడము జరిగిందని, ఇంత వరకు ధాన్యము పోలేదని తెలిపారు. మొలకలు వచ్చినవి అని, మహిళ రైతు చాలా ఆవేదనతో చెప్పడము జరిగిందన్నారు. ఇక్కడ కనీసము 8 లారీల ధాన్యము ఉన్నదని, రంగంపేట కొనుగోలు కేంద్రములో 2 లారీల ధాన్యము తూకము వేసి రెడీగా ఉన్నవని, లారీలు రావడము లేదు అని, కొనుగోలు కేంద్రము ఇంఛార్జిలు చెప్పడము జరిగిందన్నారు. వెంటనే ఏపీఎంకు డీహెచ్వోకు లారీ యూనియన్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి మాట్లాడటము జరిగిందన్నారు. అలాగే వర్షాలు పడుతున్నావని, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున తొందరగా లారీలు పంపి కొనుగోలు కేంద్రము నుండి రైస్ మిల్లులకు ధాన్యము తరలించాలని డీహెచ్వోతో మాట్లాడటం జరిగిందన్నారు. సాధ్యమైనంత త్వరగా 2 లేదా 3 రోజులలో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యము తరలిస్తామని డీహెచ్వో చెప్పడం జరిగిందన్నారు. అలా కానీ యెడల రైతుల పక్షాన ధర్నా చేస్తామని తెలపడం జరిగినదన్నారు. మండలములోని మిగతా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ధాన్యము రైస్ మిల్లులకు చేరిందని, కేవలము ఈ మూడు కేంద్రములలో మాత్రమే ధాన్యము ఉందని చెప్పడము జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి, లకావత్ శక్తి కేంద్రము ఇంఛార్జిలు మాలోతు లకపథ్ భూక్యా రమేష్, శ్రీనివాస్, బాజిరెడ్డి రాజు, బట్టు పేర్యా బూత్ అధ్యక్షులు రాజు, లకవతు అముదాల అజయ్య, దర్ సింగ్, సతీష్, విజయ్ గుగులోత్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వం

**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్ పల్లి ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం కొనుగోలు పట్ల రైతులు పూర్తి సంతృప్తితో ఉన్నారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం మెట్ పల్లి మండలంలోని వేంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి రైతులు ఏలేటి రాజారెడ్డి గడ్డం సాయి రెడ్డి లతో తదితరులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రం పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తప్ప తాలా పేరుతో రైతులను నిండా ముంచిందని రైస్ మిల్లర్లకు లాభం చేసి కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప తాలు కటింగ్ అనేది లేకుండా మూడు రోజుల్లో కొన్న ధాన్యంకు సంబంధించిన డబ్బులు రైతు ఖాతాల్లో జమ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మెట్ ప ల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, జెట్టి లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెల్మ రాజారెడ్డి, ఏనుగు బుచ్చిరెడ్డి, కొట్టాల జీవన్, పెంటపర్తి శ్రీనివాస్, పల్లి శేఖర్, కొనుగోలు కేంద్రం ఉద్యోగి గడ్డం తేజ రైతులు గ్రామ ప్రజలు ఉన్నారు.



# 24 నుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి**

రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): ఈ నెల 24 వ తేదీ నుంచి వచ్చే నెల 1వ తేదీ దాకా ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఫస్ట్ ఇయర్ వారికి ఉదయం**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 24 వ తేదీ నుంచి వచ్చే నెల (జూన్ 1 వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. ఫస్ట్ ఇయర్ వారికి పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై పగలు 12 గంటల దాకా, సెకండ్ ఇయర్ వారికి 2.30 గంటలకు మొదలై 5.30 గంటల దాకా చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 2222 మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 1412 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, సెస్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కాలేజీ(బాలికల) బద్దెనపల్లి, సాయి శ్రీ జూనియర్ కాలేజీ అనంతనగర్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ సాయి నగర్ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డి పేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

**పర్యవేక్షణకు బృందాలు**

పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. డీఈసీలు ఇద్దరు, చీఫ్ సూపరింటెండెంట్లు 14, డిపార్ట్ మెంటల్ అధికారులు 14, అదనపు చీఫ్ సూపరింటెండెంట్లు 4, సిట్టింగ్ స్క్వాడ్ ఇద్దరు, ఫ్లయింగ్ స్క్వాడ్ ముగ్గురు, కస్టోడియన్స్ ఇద్దరిని నియమించామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్ తెలిపారు.

# ఉచితంగా అంత్యక్రియలు చేయాలి

**వ్యాపారమైన అంతిమ వీడ్కోలు**
**పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు**



గోదావరిఖని, మే 18 (ప్రజా జ్యోతి) గోదావరిఖని గోదావరినది సమీపంలోని హిందూ స్మశానవాటిక లో అంత్యక్రియలు కాస్ట్లీ గా మారాయి.పేద,మధ్యతరగతి కుటుంబాలకు తలకు మించిన భారంగా మారింది. మృతి చెందిన వారి అంతిమ వీడ్కోలు వ్యాపారంగా మారిపోయాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంత క్రియలు నిర్వహించాలంటే రూ.15వేల నుంచి రూ.30 వేల వరకు ఆర్థిక భారం పడుతుంది.రామగుండం కార్పొరేషన్ 2020 సంవత్సరం నుండి 2024 ఏప్రిల్ వరకు ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించేది. ఇటీవల స్మశాన వాటికను సందర్శించిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు కొమ్మ చందు యాదవ్ స్మశాన వాటిక నిర్వహణ లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని పాపోయారు.నగరపాలక సంస్థ లో ముఖ్య ప్రజా ప్రతినిధులకు అనుకూలంగా ఉండే వారికి కాంట్రాక్టులు ఇచ్చి విచ్చలవిడిగా బిల్లులు తీసుకొని ఇప్పుడు కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయనే సాకు తో ఉచిత అంతక్రియలను నిలిపివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు ఎవరైనా మృతి చెందితే హిందూ స్మశాన వాటికకు తీసుకోవస్తే వారి వారి సంప్రదాయాల ప్రకారం కట్టెల కోసం లేదా బొంద తవ్వడం కోసమని , డప్పులు అని ప్రైవేటు వ్యక్తులు విచ్చలవిడిగా డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికపరమైన అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. అనేక పోరాటాలు చేసి ఉచిత దహన సంస్కారాలు ఏర్పాటు చేయాలని, వైకుంఠ రథాలు నగరపాలక సంస్థనే ఏర్పాటు చేయాలని నాడు తమవంతుగా పోరాటాలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉచితంగా అంత్యక్రియలు నిర్వహించిన కార్పొరేషన్ ఇప్పుడు ఉచిత పథకానికి స్వస్తి చెప్పిందని విమర్శించారు.రామగుండం నగర పాలక సంస్థ అవసరమైతే సింగరేణి యాజమాన్యం కూడా స్పందించి హిందూ స్మశాన వాటికలో తము కూడా భాగస్వామ్యం అయి అన్ని సౌకర్యాలు కల్పించాలని దినేష్ డిమాండ్ చేశారు.రాత్రి వేళల్లో ఎవరైనా మృతిచెందితే దహన సంస్కారాలు నిర్వహిస్తే కనీసం లైట్లు కూడా వెలుగని పరిస్థితి దాపురించందని అవేదన వ్యక్తం చేశారు. స్మశానం లోపల కనీసం గ్రీనరీ లేదని చెత్తాచెదారంతో నిండిపోయిందని అడవిని తలపించే విధంగా ఉందని, విద్యుత్ దహన సంస్కారాల యంత్రం రోజురోజుకు శిథిలావస్థకు చేరుతుందని ,పట్టించుకున్న నాధుడే లేదని ఆసహనం వ్యక్తం చేశారు.కనీసం తాగడానికి మంచి నీరు కూడా లేదని, స్మశానం అవరణ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని,ఇప్పటికైనా రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్,జిల్లా కలెక్టర్ స్పందించి స్మశానవాటికను పర్యవేక్షించి స్మశానంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు**
**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే – 18: జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షాబావ పరిస్థితులు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రుద్రంగి మండల కేంద్రంలో చిరుతపులి కలకలం



రుద్రంగి మే 18 ప్రజా జ్యోతి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల లో చిరుతపులి కలకలం గోరిలాల్వా నల్లగుట్ట ప్రాంతంలోని చిట్టపురం గంగాధర్ అనే రైతుకు చెందిన గేదెదూడపై చిరుతపులి దాడి చేసి చంపినట్లు రైతులు తెలిపారు.. వారు మాట్లాడుతూ గేదె దూడను గుడిసెలో కట్టేసి ఉంచామని రాత్రి సమయంలో చిరుత దాడి చేసి చంపిందాని రైతు తెలిపాడు,గుడిసె చుట్టూ చిరుత కాలి వెలిముద్రలు కనిపించాయని తెలిపాడు,సంవత్సరం పాటు కపడుకున్న లేగా దూడను చిరుత చంపడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు..నల్లగుట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుందని ఆ ప్రాంత రైతులు భయాందోళనకు గురవుతున్నారు.



## వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వం మొద్దు నిద్ర వహిస్తుంది

**బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): రైతులు వరి కోతలు మొదలుపెట్టి నెలరోజులపై అతుందని, ఇప్పటి వరకు వడ్లు కళ్ళాలల్లో అకాల వర్షాలతో తడిసి మొలకెత్తుతున్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోళ్ల విషయంలో మొద్దు నిద్ర వహిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. శనివారం వడ్ల కళ్ళాలను సందర్శించి, మీడియా ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని అన్నారు. వడ్ల కొనుగోలు జరిపే వరకు ప్రతీ రోజు బిజెపి నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, సంటీ మహేష్, కోల కృష్ణ స్వామి, గోపు బాలరాజు,మైలారం శ్రీనివాస్, గుడిసె మనోజ్,మెరుగు లక్ష్మణ్, పిన్నింటి హనుమండ్లు,వాసం మల్లేశం యాదవ్,లక్ష్మి రాజం, బోనాల శివ, కుమ్మరి మారుతి, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయడంపై రైతుల హర్షం

**జిల్లా అధికారులకు నేరెళ్ల అన్నదాతల కృతజ్ఞతలు**





రాజన్న సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): తమ గ్రామంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించి ఖాతాల్లో డబ్బులు వేయించిన జిల్లా అధికారులకు నేరెళ్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు వేగంగా పూర్తి చేయడంపై హర్షం వారు వ్యక్తం చేశారు. తంగళ్లపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల, బస్వాపూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అలాగే పలు రైస్ మిల్లులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు తనిఖీ చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని, కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని నిర్వాహకులకు సూచించారు. తరలింపు కోసం లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు అతను కలెక్టర్ తో మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూమ్ లకు తనిఖీ

**రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) మే –18: ఈవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు పరిశీలించారు. శనివారం రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి తనిఖీ చేశారు. రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్ రావు జేఎన్టీయూ మంథని కళాశాలలో రామగుండం ,మంథని , ధర్మపురి, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిస్టర్ లో సంతకం చేశారు. అదే విధంగా జూన్ 4న జరగబోయే కౌంటింగ్ కి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జెఎన్టియు రామగిరి కళాశాలలో జరుగుతుందని, ఈ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చామని, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజతో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమా నాయక్, తహసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టండి

**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కుబిఎంఎస్ వినతి**



గోదావరిఖని, మే 18 (ప్రజా జ్యోతి) సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఉత్తర తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సిలబస్ ప్రవేశపెట్టాలని తద్వారా కార్పొరేటు అత్యున్నత విద్యను అందించే విధంగా కృషి చేయాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. కోరారు.కార్మికులు తమ పిల్లల భవిష్యత్తుకు మెరుగైన విద్య అందించేందుకు కార్పొరేట్ స్కూల్స్ ను మరిపించే విధంగా విద్య సదుపాయాలు అందించాలని, ప్రతి సంవత్సరం రూ.వేల కోట్ల లాభాలు ఆర్జిస్తున్న సంస్థ సింగరేణి కాలరీస్ కార్మికుల వేతనాల నుండి కార్పొరేట్ స్కూల్స్ దొపిడీ చేస్తున్నాయని, సెంట్రల్ సిలబస్ ద్వారా మంచి నైపుణ్యత సాధించడానికి అవకాశం ఉంటుందని, సంవత్సరాల తరబడి విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం, కార్పొరేట్ విద్యను అందించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిశారు. వినతి పత్రం అందించిన వారిలో యాదగిరి సత్తయ్య తో పాటు శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి నా దాడి శ్రీధర్ రెడ్డి, జైపూర్ పవర్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడకుంట శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ, పెద్దిరెడ్డి కిషన్ రెడ్డి ఉన్నారు.

# ఈజీఎస్ ద్వారా కూలీలకు ఉపాధి కల్పించాలి

- **వంద శాతం కూలీలు పనికి వచ్చే విధంగా చూడాలి**
- **గ్రామాల వారిగా ఉపాధి కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి**
- **జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) దివాకర**





జగిత్యాల ప్రతినిధి, మే 18 (ప్రజాజ్యోతి) : వచ్చే వారం నుండి జగిత్యాల జిల్లాలోని అన్నీ గ్రామాలలో ఈజీఎస్ పనులకు రావడానికి ఆసక్తి కలిగి ఉన్న కూలీలను గుర్తించి వారందరిని పనిలోకి తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) దివాకర ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో గల సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఏపీఓలతో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) దివాకర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నెల రోజుల వరకు ప్రతీ గ్రామంలో నిరంతరంగా పని కల్పించుటకు కావాల్సిన పనులను గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల వారీగా తక్కువ లేబర్ రిపోర్ట్ అవుతున్న, తక్కువ లేబర్ వస్తున్నందుకు కారణాలు తెలుసుకొని ఎక్కువ మొత్తంలో కూలీలు హాజరు కావడానికి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎక్కువ కూలీలు హాజరు అవుతున్న గ్రామాలలో ఒక పని పూర్తి కాగానే మరొక పనిని గుర్తించి కూలీలు పనికి వచ్చేటట్లు, అదే విధంగా హాజరు శాతం తగ్గకుండా చూడాలని సూచించారు. ఒకే కుటుంబంలోని ఎక్కువ మంది కూలీలు పని వచ్చేటట్లు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం ఎక్కువ కుటుంబాలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పించుటకు గ్రామాల వారీగా తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అన్నీ గ్రామాలలో ఎంఐ ట్యాంక్ పనులు, పంట కాలువలు, ఫీడర్ ఛానల్, పూడిక తీత పనులు, రైతులకు ఉపయోగపడే పనులను ఎక్కువ మొత్తంలో చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా ఇతర అంశాలకు సంబంధించి అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించినటువంటి పనులను జూన్ 12లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్నందున అన్నీ గ్రామాలలో చెత్తను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయుటకు, వాన నీరు నీలిచి ఉండే ప్రాంతాలను గుర్తించి వారిని పూడ్చాలని, ఆయిల్ బాల్స్ వేయడం, యాంటీ లార్వా లిక్విడ్ స్ప్రే చేయడం వంటివి చేయాలని, దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా ఫాగింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రతి మంగళవారం శనివారం వారికి కేటాయించిన గ్రామాలలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణకు తగు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రఘువరన్, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మదన్ మోహన్, అన్నీ మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వి నియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏన్ ప్రేమలత**




సిరిసిల్ల, మే 18, (ప్రజాజ్యోతి): జూన్ 8న జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించి కక్షిదారుల పరస్పర సమ్మతితో కేసులను పరిష్కరించాలని అన్నారు. కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పీఎస్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సగానికి పైగా కేసులను టార్గెట్ విధించి, వాటిని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని, రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించాలని సూచించారు. అత్యధికంగా కేసులు పరిష్కరించి జిల్లాను మొదటి స్థానంలో నిలిపే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేసుల పరిష్కారం కోసం ఎవరిపై ఒత్తిడి తీసుకురావద్దన్నారు. అలాగే జూన్ 8న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఆర్డీవో కు సీనియర్ సిటీజేన్స్ అభినందనలు

జగిత్యాల ప్రతినిధి మే 18 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల నియోజకవర్గములో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్లకు ఓటేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ఆర్డీవో పి.మధుసూదన్ ను ఆర్డీవో ఛాంబర్లో కలిసి తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం, పిలుపు పత్రిక అందించి సీనియర్ సిటీజేన్స్ అభినందించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ నడవ లేని,అనారోగ్యంతో బాధ పడుతున్న 85ఏళ్ల వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన,పోలింగ్ రోజు వృద్ధులకు ,అంగ వైకల్యం గల వారికి వీల్ చైర్ తో పాటు ప్రత్యేక క్యూ,తదితర సౌకర్యాలు కల్పించడం పట్ల తమ అస్సోసియేషన్ తరపున ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి. హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ,జగిత్యాల పట్టణ కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాదర్ , ,చిట్ల గంగాధర్,కందుకూరి సత్యనారాయణ, చిట్ల వెంకన్న,మహిళా ప్రతినిధులు గంగం జలజ,బోబ్బాటి కరుణ, జిల్లా,డివిజన్,పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్ - 2024 ఫలితాలలో "అల్ఫోర్స్" ఘనవిజయం

ప్రజాజ్యోతి, కరీంనగర్ : శనివారం ప్రకటించబడిన ఎప్ సెట్– 2024 ఇంజనీరింగ్, అగ్రీకల్చర్, ఫార్మసి ఫలితాలలో "అల్ఫోర్స్" విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అత్యద్భుత ర్యాంకులు సాధించారు.వి.హాసిని 114, ఎన్. హేమంత్ 157, జి. శ్రీహాస్ 166, కె. సుప్రియ 296, ఎన్. జ్ఞానద 480, వి. శ్రీముఖి 568, యమ్. వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్విని 942, ఏ.శివవరుణ్ 973, సి.హెచ్. అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992 వ ర్యాంకు సాధించారు. 16 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 39 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 116 మంది విద్యార్థులు 5,000 ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భముగా తెలియజేశారు.తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేశాయి. ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటీ (మెయిన్ ) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించింది. 450 మంది విద్యార్థులు ఐఐటీ (అడ్వాన్స్డ్)కు అర్హత సాదించడం "అల్ఫోర్స్" మరో సంచలనం. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాధించుకుంటున్నామని రాబోయే ఐఐటీ (అడ్వాన్స్డ్ ) మరియు నీట్ ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని విశ్వసిస్తున్నామన్నారు . ఎప్ సెట్ 2024 ఫలితాలలో ర్యాంకులు సాదించిన మా "అల్ఫోర్స్" చిన్నారులను వారి తల్లిదండ్రులను మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక,అధ్యాపకేతర బృందానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

